క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక


రవీందర్‌రెడ్డి

బచ్చన్నపేట : మండలంలోని ఆలింపూర్ గ్రామ రెడ్డి సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గూడ రవీందర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా గంట తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పోరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంట తిరుపతిరెడ్డి, కోశాధికారిగా తోగిట బాల్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు.

యాదవ పోరాట సమితి మండల అధ్యక్షుడిగా రమేశ్‌యాదవ్



రఘునాథపల్లి : యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా కుర్చపల్లికి చెందిన మాజీ సర్పంచ్ తోటకూరి రమేశ్ యాదవ్ నియామకం అయ్యారు. ఆదివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్‌యాదవ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేష్‌యాదవ్ మాట్లాడుతూ యాదవుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హక్కుల సాధనకు కృషి చేస్తామన్నారు. యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

తహసీల్దార్‌కు సన్మానం



రఘునాథపల్లి : తహసీల్దార్‌గా పదవీ విరమణ పొందిన పురం యుగంధర్‌ను ఆదివారం వివిధ పార్టీల నాయకులు సత్కరించారు. మాజీ ఎంపీపీ కుమార్‌గౌడ్, యుగంధర్, నీరజ శాలువాలతో సన్మానం చేశారు.

ఉత్సవ విగ్రహం ఊరేగింపు



బచ్చన్నపేట : యువతరానికి భగవద్గీత ధర్మ మార్గమును అందిస్తోందని అందుకే ప్రతి ఒక్కరూ తప్పకుండా భగవద్గీతను చదవాలని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఉత్సవ కమిటీ సభ్యులు కొన్నె ఉపేందర్, నాగలక్ష్మిలు అన్నారు. ఆదివారం రామచంద్రాపురంలో శ్రీకృష్ణుడి పల్లకి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో జనగామ, భువనగిరి, చేర్యాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

దత్తాత్రేయ ఆలయంలో శ్రావణమాస పూజలు



బచ్చన్నపేట : మండలంలోని కొడవటూర్ సిద్దేశ్వరాలయ గుట్టపై ఉన్న శ్రీదత్తాత్రేయ ఆలయంలో శ్రావణ మాసం చివరి రోజు కావడంతో ఆదివారం భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రావణ మాసంలోని మాస శివరాత్రి సందర్భంగా మహా లింగార్చన పూజలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మల్లికారున్, రాజయ్య, శ్రీనివాస్, యాకరెడ్డి, విజయకుమార్, నారాయణ పలువురు భక్తులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరపల్లిలో కూలిన ఇల్లు



చిల్పూరు : మండలంలోని వెంకటేశ్వరపల్లిలో భారీ వర్షాల కారణంగా బట్టమేకల వెంకటయ్యకు చెందిన పెంకుటిల్లు కూలిపోయింది. అదే విధంగా అద్దె ఇంట్లో ఉంటున్న గ్రామ పంచాయతీ భవనం పెచ్చులూడి పోయింది.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి


రాంచందర్ (ఫైల్)

చిల్పూరు : మండలంలోని ఫత్తేపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని భట్టుతండాకు చెందిన బానోత్ రాంచందర్ (45) శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. కాగా రాంచందర్‌కు అనారోగ్య సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు.


కొడకండ్ల: మత్తడిని పరిశీలిస్తున్న ఆర్డీఓ వెంకన్న, ఏసీపీ నర్సయ్య


రఘునాథపల్లి: అలుగు పోస్తున్న మండలగూడెం చెరువు


తరిగొప్పుల: మత్తడి పోతున్న ఊర చెరువు


చిల్పూరు: పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్సై

ఎడతెరిపిలేని వర్షం

రెండ్రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు మత్తళ్లు పోస్తున్నాయి. ఆయా గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాల నేపథ్యంలో ఇళ్లు కూలిపోయాయి. ఉన్నతాధికారులు మత్తడి పోస్తున్న చెరువుల వద్ద రక్షణ చర్యలు చేపట్టారు. వరద ఉధృతిని పరిశీలించి అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచనలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్


జఫర్‌గఢ్: బొల్లమత్తడి వద్ద వరద ఉధృతిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తదితరులు


నర్మెట: మత్తడి పోస్తున్న చెరువు


నర్మెట-వెల్దండ వద్ద వరదలో నుంచి రాకపోకలు


స్టేషన్‌ఘన్‌పూర్: తానేదార్‌పల్లిలో కూలిన ఇల్లు


స్టేషన్‌ఘన్‌పూర్: సూచనలు చేస్తున్న సీఐ వేణు


తరిగొప్పుల: కోతకు గురైన చింతలచెరువు మత్తడి


రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో..


దేవరుప్పుల: మాదాపురం చెరువు మత్తడి వద్ద..


జనగామ రూరల్: గానుగుపహాడ్ వద్ద..


చిల్పూరు: మత్తడి పోస్తున్న నష్కల్ ఆకేరు వాగు


తరిగొప్పుల: నీట మునిగిన వరి పంట పొలాలు


నర్మెట: వెల్దండ నాగుల చెరువు వరద ఉధృతి


లింగాలఘణపురంలో కూలిన చెట్టు..


బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లి వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు


దేవరుప్పులలో..


పాలకుర్తి: వావిలాలలో రాకపోకల నిలిపివేత


పాలకుర్తి: ఎల్లరాయని తొర్రూరులో..


లింగాలఘణపురం: పాతచెరువు మత్తడి వద్ద..


జనగామ రూరల్: ఎర్రగొల్లపహాడ్‌లో..

కొట్టుకు పోయిన రెయిలింగ్

రఘునాథపల్లి : మండల పరిధి ఖాంజీపేట వాగు వద్ద ఆరు నెలల క్రితం నిర్మించిన బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన రెయిలింగ్ ఆదివారం వాగు ఉధృతికి కొట్టుకుపోయింది. వరద బ్రిడ్జిపై నుంచి వరద పొంగి పార్లింది.అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కాంట్రాక్టర్ చేపట్టిన నాసిరకం పనుల కారణంగా రెయిలింగ్ కొట్టుకు పోయిందని స్థానికులు మండిపడుతున్నారు.

విద్యుత్ లైన్‌లో గబ్బిలం.. నిలిచిన సరఫరా

జనగామ : జనగామ కలెక్టరేట్‌లోని 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ జీఎంఆర్, జ్యోతినగర్, బాలాజీ నగర్ కాలనీ పరిధిలోని విద్యుత్ లైన్‌పై గబ్బిలం పడి షాట్ సర్క్యూట్ జరిగింది. దీంతో కరెంటు సరఫరాకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద నీటితో నడుం లోతు వరకు స్తంభాలు మునిగి పోవడంతో గబ్బిలం తీసేయడంలో ఆలస్యం జరిగింది. దీంతో మూడు కాలనీల పరిధిలో గంటన్నర పాటు విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. సంబంధిత అధికారు లు, సిబ్బంది రంగంలోకి దిగి అతి కష్టం మీద కరెంటు పురుద్ధరణ పనులను చేపట్టారు.

రైలు పట్టాలపై వరద ప్రవాహం



స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలో మీదికొండ, రాఘవాపూర్ తదితర గ్రామాల చెరువులు మత్తడి పడగా వరదనీరు రైల్వేట్రాక్‌పై నుంచి పోతుంది. స్టేషన్ ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెంలో 299 మైల్ స్టోన్ వద్ద రైల్వేట్రాక్‌పై నుంచి వరదనీరు జోరుగా వెళ్తోంది. కాగా రైల్వేట్రాక్‌కు ఎలాంటి నష్టం కలుగలేదు. ట్రాక్‌పై నుంచి వరదనీరు వెళ్తుండగా ఇప్పగూడెం, స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్ల మధ్య రైళ్లను నెమ్మదిగా నడిపించారు.

నీటమునిగిన 'జనగామ'


కుర్మవాడ వాటర్ ప్లాంట్ ఏరియాలో వరద ఉధృతి


నాలాను పరిశీలిస్తున్న దశమంతరెడ్డి

జనగామ : రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షంతో జనగామ పట్టణంలోని అనేక కాలనీలకు వరద ముంచెత్తింది. కుర్మవాడ లక్ష్మి వాటర్ ప్లాంటు ఏరియాతో పాటు శ్రీనగర్ కాలనీ, జ్యోతినగర్, బాలాజీనగర్, సూర్యాపేటరోడ్డు లోని పలు ఏరియాలతో పాటు హైదరాబాద్ రోడ్డుపై వరద ప్రవాహం చిన్నపాటి వాగును తలపించింది. వరంగల్–హైదరాబాద్ రూట్‌లో రాకపోకలను వన్‌వేగా మళ్లించగా, ప్రజలు అటువైపు రాకుండా డీసీపీ ఆదేశాల మేరకు సీఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై చెన్నకేశవులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హైదరాబాద్ రోడ్డుపై నిలిచిన వరదను పరిశీలించి, క్లియర్ చేయాలని కమిషనర్ వెంకటేశ్వర్లను ఆదేశించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్‌తో కలిసి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి వరద ముంపు ప్రాంతాలను సందర్శించారు. పట్టణంలో నాలాల్లో సిల్ట్, ప్లాస్టిక్, చెత్త పేరుకు పోయి మూసుకు పోవడంతో వరద నీరు బయటకు వస్తుంది. ఇదిలా ఉండగా పాతబీటు బజారు రైల్వే అండర్ బ్రిడ్జిని వరద ముంచెత్తడంతో రెండు వైపులా రాకపోకలు నిలిచిపోయాయి.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల : భారీ వర్షాల కారణంగా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సూచించారు. ఆదివారం మండలంలోని నర్సింగాపురం, హక్య తండా, రామవరం గ్రామాల్లోని ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించి పంట పొలాలు, చెరువు మత్తడిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అత్యవసరమైతే తప్ప ఎవరూ కూడా బయటకు రావొద్దని, జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులంతా అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్.వెంకన్న, తహసీల్దార్ కోల చంద్రమోహన్, ఆర్ఐ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ నాయక్, రాజేష్ నాయక్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల పరిశీలన


బచ్చన్నపేటలో కల్వర్టును పరిశీలిస్తున్న సీఐ

బచ్చన్నపేట : రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్మెట సీఐ సాయిరమణ అన్నారు. ఆదివారం స్థానిక ఎస్సై కంకల సతీష్ కుమార్‌తో కలిసి పలు లోతట్టు ప్రాంతాలను, చెరువులు, కుంటలను, నీటి పరివాహక ప్రాంతాలను, వాగులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్లపై ఉన్న కల్వర్టుల వద్ద నీటి ఉధృతి ఎక్కువగా ఉంటే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులు విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లకూడదన్నారు. ఇళ్లలో తడి చేతులతో స్విచ్ బోర్డులను ముట్టుకోవడం లాంటివి చేయకూడదన్నారు.అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ప్రయాణాలను సైతం వాయిదా వేసుకోవాలని సూచించారు. నీటి పరివాహక ప్రాంతాలు ఎక్కడెక్కడ ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. సహాయ చర్యలను చేయడానికి అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబళ్లు జమాలొద్దీన్, అనిల్, నర్సిరెడ్డి, రాకేష్, దివ్యలక్ష్మి, యాదగిరి పలువురు పాల్గొన్నారు.

భారీ వర్షంతో అధికారుల చర్యలు

దేవరుప్పుల : భారీ వర్షాలతో నష్టం వాటిల్లకుండా అధికార యంత్రాంగం అప్రమత్తత చర్యలు చేపట్టారు. మండలంలో 138.8శాతం వర్షం పడడంతో రామచంద్రాపురం రామసముద్రం చెరువు మత్తడితోపాటు వరదలతో జెరిపోతుల వాగు వద్ద రాకపోకలు నిలిచాయి. ఈ ప్రాంతం నుంచి ఎవరు దాటకుండా ఎస్సై ఊర సృజన్‌కుమార్ పోలీసులను బందోబస్తు పెట్టారు.

భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు

నర్మెట : మండలంలోని పలు గ్రామాల్లో గ్రామదేవతలకు ఆదివారం ఘనంగా బోనాలు నిర్వహించారు. మండల కేంద్రంలో ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లికి, వెల్దండలో రజక సంఘం ఆధ్వర్యంలో పోచమ్మతల్లికి బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆయా కులసంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : మండలంలోని ఇబ్రహీంపూర్‌లో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా జరుపుకున్నారు.భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలకు పూజలు చేసి పెద్దమ్మ తల్లికి బోనాలు చేశారు.

మల్కాపూర్‌లో..

చిల్పూరు : మండలంలోని మల్కాపూర్‌లో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. భారీ వర్షంలోను మహిళలు ఉదయం బోనాలతో ఆలయానికి వెళ్లి మొక్కులు సమర్పించారు.అలాగే నష్కల్ గ్రామంలోని పోచమ్మ ఆలయంలోకి వరద నీరు చేరింది. దీంతో ఆదివారం గ్రామస్తులు తెచ్చిన బోనాలను ఆలయం బయట పెట్టి పోచమ్మకు సమర్పించారు.

బచ్చన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా బోనాలు నిర్వహించారు. శ్రావణ మాసం చివరి ఆదివారం కావడంతో బోనాలతో డప్పులు, ఒగ్గు డోళ్ల చప్పుళ్లతో శివసత్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా తరలివెళ్లారు.


నర్మెట: వెల్దండలో బోనాలతో వెళ్తున్న రజకులు


చిల్పూరు: బోనాలతో వెళ్తున్న మహిళలు


బచ్చన్నపేట: పోచన్నపేటలో..


జనగామ: పోచమ్మ ఆలయం వద్ద మహిళలు

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

బచ్చన్నపేట : ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కార్డులు అమలు చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రమోషన్లు, బదిలీలను ప్రభుత్వం చేపట్టడం సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రామవజ్జుల అనిల్, ప్రధాన కార్యదర్శిగా ఇ.సంతోష్‌కుమార్, అసోసియేషన్ అధ్యక్షుడిగా జి. రవీందర్‌రెడ్డి, కార్యదర్శిగా ఎం.రవీంద్రచారి, మహిళా అధ్యక్షురాలుగా ఆర్.మంగ, కార్యదర్శిగా కృష్ణకళను ఎన్నుకున్నామని తెలిపారు.


నియామక పత్రం అందజేస్తున్న ఎల్లారెడ్డి

ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి, డీవీఎల్ఎస్ మూర్తి, పాశికంటి యాదగిరి, బొంపల్లి సంతోష్‌కుమార్, నిమ్మ రాంరెడ్డి, గట్టు రామచంద్రం, బాలరాజు, కేశవరావు, ప్రభాకర్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, సారయ్య, ముజీద్, శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

మల్లన్నగండి రిజర్వాయర్ గేట్ల ఎత్తివేత



చిల్పూరు : మండలంలోని గార్లగడ్డ తండా పంచాయతీ పరిధిలోని మల్లన్న గండి రిజర్వాయర్ నిండడంతో ఆదివారం సాయంత్రం మూడు గేట్లకు గాను రెండు గేట్లను అధికారులు ఎత్తారు. దీంతో వరద నీరు ఫత్తేపూర్, కృష్ణాజీగూడెం, పల్లగుట్టలోని చెరువులు నిండి స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్‌లోకి చేరుతాయి.